ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.06.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ సంస్థ పరిధిలోని గనులను వేలంవేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం వ్యక్తం చేసారు.
2. మహిళా సంఘాలను ఆర్ధికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు
3. నీట్ పేపర్ లీకేజీ ఆరోపణలకు సంబంధించి దేశంలోని వివిధ హై కోర్టుల్లో పెండింగ్ లో వున్న కేసుల విచారణపై సుప్రీంకోర్టు స్టే విధించింది. తదుపరి విచారణ జులై 8 కి వాయిదా పడింది.
4. రాష్ట్రంలో ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా మరిన్ని ఆరోగ్య కార్యక్రమాలు చేపడతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

భట్టి

రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలోని గనులను వేలంవేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం వ్యక్తం చేసారు. ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ , బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా చర్యలు చేపట్టాయని విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణి సంస్థలో ఉన్న 42 వేల మంది ఉద్యోగులు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు ఇబ్బంది పడతారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో నలబై గనులలో బొగ్గు వెలికితీస్తున్నారని ఐతే 22 గనుల్లో బొగ్గు నిల్వలు తరిగిపోయి 2032, 33 నాటికి మూత పడే పరిస్థితి ఉందని భట్టి విక్రమార్క చెప్పారు. ఆ తర్వాత సింగరేణి సంస్థ కొత్త గనులను చేపట్టివలసి వుందని తెలిపారు. లోగడ బీఆర్ఎస్ ఎంపీలు గనులు, ఖనిజాల అభివృద్ధి, క్రమబద్దీకరణ బిల్లును సమర్ధించారని ఇప్పుడు అదే పార్టీ సింగరేణి సంస్థ భవిష్యత్ పై ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.

పిటిసి ఖమ్మం

సింగరేణి కేటీఆర్

సింగరేణి గనులని ప్రైవేటీకరణ చేసేందుకే గనులు కేటాయించకుండా కేంద్రం వేలం కార్యక్రమం ముందుకు తీసుకువచ్చిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ఆరోపించారు. లోక్ సభ లో బీఆర్ఎస్ లేకపోవడం వల్లే సింగరేణిని నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు. ఒడిశా, గుజరాత్, తమిళనాడుల్లో ప్రభుత్వ రంగ సంస్థలకు ఎలాంటి వేలం లేకుండా గనులు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, తెలంగాణలో మాత్రం సింగరేణికి గనులను ఎందుకు కేటాయించటం లేదని ప్రశ్నించారు. 16 సీట్లు వచ్చిన టీడీపీ ఆంధ్రాలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుందన్న ఆయన  కాంగ్రెస్ కు 8, బీజేపీకి 8 సీట్లు ఇస్తే వారే సింగరేణిని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. వేలంపాటలో పాల్గొనడం అంటే ప్రైవేటీకరణకు అంగీకరించినట్టే అన్న ఆయన సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే అని.. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు వేలం జరగనివ్వకుండా అడ్డుకున్నామని గుర్తుచేశారు.

కోల్ మినిస్టర్

బొగ్గు క్షేత్రాల నిర్వహణపై బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు కొత్త ఢిల్లీలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పర్యావరణ, అటవీ వాతావారణ మార్పు శాఖలతోనూ ఇతర సంబంధిత సంస్థలతోనూ సమన్వయం తో వ్యవహరించి సాధ్యమైనంత త్వరగా బొగ్గు క్షేత్రాలు కార్యకలాపాలు చేపట్టేలా చూడాలని అధికారులను కోరారు. బొగ్గు రంగంలో బొగ్గు

దిగుమతులు తగ్గించి  ఆత్మ నిర్భరత సాధనకు వీలుగా ఎక్కువ ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు.   కాగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ కు సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. పార్టీ శ్రేణులకు వారికి ఘనస్వాగతం పలికారు.

ఎన్ ఎస్ డి

సీతక్క

మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతి తోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందన్నారు. రాజేంద్రనగర్ లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ లో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారులు (DRDO), అదనపు DRDO తో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై ఈరోజు సమీక్ష నిర్వహించారు. పంచాయితీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయని తదితర అధికారులకు సీతక్క  దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళల సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పిఎన్

---

ఎస్సి – నీట్

నీట్ అండర్ గ్రాడ్యుయేషన్ పేపర్ లీకేజీ ఆరోపణలపై దేశంలోని వివిధ ఉన్నత న్యాయస్థానాల్లో ఉన్న కేసుల విచారణపై సుప్రీంకోర్టు స్టే విధించింది. జాతీయ అర్హత పరీక్ష ఎన్ టి ఎ దాఖలు చేసిన బదిలీ అభ్యర్ధనపై జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని సెలవుకాల ధర్మాసనం నోటీసులు జారీ చేస్తూ ఈ కేసు తదుపరి విచారణ తేదీ నిర్ణయించే వరకు హైకోర్టుల్లో విచారణపై స్టే విధించారు. సుప్రీంకోర్టులో గత వారం బదిలీ అభ్యర్ధన పై నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా హై కోర్టులు నీట్ పరీక్షలో అవకతవకలపై అభ్యర్ధనలు స్వీకరిస్తూనే ఉన్నాయని ఎన్ టి ఏ తరుపు న్యాయవాది నివేదించారు. ఈ బదిలీ పిటిషన్లపై ఇతర అభ్యర్ధనలపై జులై 8న వాదనలు వింటామని ధర్మాసనం తెలిపింది.

ఎన్ ఎస్ డి

నీట్ ఎన్ హెచ్ ఎ ఐ

నీట్ పేపర్ లీకేజీ నిందితుడు పట్నాలోని తమ అతిధి గృహంలో బస చేసాడని కొన్ని మాధ్యమాల్లో వచ్చిన వార్తలను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్ హెచ్ ఎ ఐ ఖండించింది. పట్నాలో తమకు ఎటువంటి అతిధి గృహమే లేదని సంస్థ స్పష్టం చేసింది. ఎన్ ఎస్ డి

తుమ్మల – పంటలు

వానాకాలం పంట సాగు, ఎరువుల నిల్వ పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 17.5 లక్షల ఎకరాల్లో పంట సాగు అయిందని, అందులో 15.65 ఎకరాల లో ఎకరాల్లో పత్తి, 76వేల ఎకరాల్లో కంది వేసారని అధికారులు తెలిపారు. వారం పది రోజుల్లో వరి నార్లు, దుక్కులు పూర్తి ఐనందున ఆరు తడి పంటలు వేయడం మొదలవుతుందని చెప్పారు. రాష్ట్రానికి 10.4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 2.4 DAP, 10లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు,. 0.60 లక్షల MOP .. కేంద్రం కేటాయించిందని వారు తెలిపారు.

పి.ఎన్

బోనాలు

గోల్కొండ, సికింద్రాబాద్ లాల్ దర్వాజ ఆలయాల కమిటీల సభ్యులు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకుని ఆషాఢ మాసంలో జరిగే బోనాలపండుగకు ఆహ్వానించారు. ఆలయాల పూజారులు, ముఖ్యమంత్రికి

ఆశీస్సులు అందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన సభ్యులు దానం నాగేందర్  కూడా పాల్గొన్నారు.

పిఎన్

గవర్నర్

జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకోనున్న 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది యోగా దినోత్సవ  ఇతివృత్తం అయిన 'యోగా -మనకోసం మరియు సమాజం కోసం' వ్యక్తుల శ్రేయస్సును మెరుగుపరచడానికి, ఆరోగ్యకరమైన సమాజానికి దోహదం చేస్తుందన్నారు.

ఎస్టీ కమీషన్ - మహబూబాబాద్

గిరిజనుల అభ్యున్నతికి, హక్కుల పరిరక్షణకు పాటుపడు తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా లోని కలెక్టరేట్ లో  పలు శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ డేవీడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య లు పాల్గొన్నారు.

పిటిసి – మహబూబాబాద్

పొన్నం

ఆరోగ్య రంగంలో పలు కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేయూతనందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లో సోమాజీగూడలోని రాజ్ భవన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నులిపురుగుల నివారణకు నిర్దేశించిన మాత్రలు వాడి పిల్లల ఆరోగ్యంగా చూసుకోవాలని తల్లి దండ్రులని కోరారు. ఈరోజు నుంచి ఈ నెల 27 వరకు నగరంలో 11 లక్షల 77 వేల మంది పిల్లలకు మాత్రలు వేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచే అంశంపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఒక సమీక్షా సమావేశం నిర్వహించారు.

మిడ్ డే

ధర్నా

గ్రూప్ 2 ఖాళీలను 2వేలకు, గ్రూప్ 3 మూడు వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు ఈరోజు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ లో ఆందోళన నిర్వహించారు. గ్రూప్ 1 మెయిన్ పరీక్షకు 1 కి వంద నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గ్రూప్ 2 గ్రూప్ 3

పరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయాలని, ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని మొదలైన డిమాండ్లతో నిరుద్యోగుల ఆందోళన కొనసాగింది. శంకర్

ఓత్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేసారు. స్పీకర్ ప్రసాద కుమార్ ఆయన చేత ప్రమాణం చేయించారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ గణేష్ ను అభినందించారు. ఎంఎస్ఎల్

ఎపి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా సిహెచ్ ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గత రాత్రి ఆదేశాలు జారీ చేసారు. డిజిపి గా పనిచేసిన హరీష్ కుమార్ గుప్తా ను హోం శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేసారు.

పిఎన్

ఫైర్

సికింద్రాబాద్ సమీపంలోని రైల్ నిలయం వెనుక మెట్టుగూడ స్టేషన్ వైపు నిలిపివుంచిన రైలుకి చెందిన ప్యాంట్రీ కార్ భోగిలో ఈ ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నిని ఆర్పే వాహనాలు రాకముందే రైల్వే పోలీస్ సిబ్బంది మంటలను ఆర్పి వేసారు. ఏ రైలుకు జోడించని ఈ ప్యాంట్రీ కారు, ఎసి త్రీ టైర్ కోచ్ లను లాక్ చేసి ఒక పక్కన ఉంచినట్లు రైల్వే అధికారులు తెలిపారు. 50 శాతం కోచ్ కాలిపోయింది. ప్రమాద కారణాలపై విచారణ జరుగుతోంది.

ఎస్ డి పి

ఈడి

పటాన్ చెరువు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన తమ్ముడు మధుసూదన్ రెడ్డి ఇళ్ళపైన నిజాంపేట లోని ఆయన సమీప బంధువుల ఇళ్ళపైన ఈ ఉదయం ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఏకకాలంలో దాడులు చేసారు. మహిపాల్ రెడ్డి  బిఆర్ ఎస్ తరుపున మూడు సార్లు ఎన్నికయ్యారు. అయితే సోదాలకు  సంబంధించి  ఈడి గానీ, శాసనసభ్యులు గానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.

పిటిసి

సిరిసిల్ల - పిహెచ్సి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని  అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్  సందీప్ కుమార్ ఝా పరిశీలించారు.  చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం ఆరోగ్యకేంద్రం లోని మందుల గది, రక్త పరీక్షల గది, వార్డులను పరిశీలించారు

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

గిరిరాజ్ – మీటింగ్

కేంద్ర జౌళీశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ వస్త్ర పరిశ్రమకు చెందిన ప్రతినిధులతో ఢిల్లీలో సమావేశమయ్యారు. వస్త్ర పరిశ్రమ రంగంలో అభివృద్ధికి చేపట్టవలిసిన చర్యలపై చర్చించి  వారినుంచి సలహాలు స్వీకరించారు. లిఖిత పూర్వకంగా అన్ని అంశాలు తమకు పంపాలని వస్త్ర పరిశ్రమతో సంబంధం ఉన్నవారందరినీ కోరారు. కేంద్రమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా గిరిరాజ్ సింగ్ ఈ సమావేశం జరిపారని మా విలేఖరి తెలియజేశారు. జౌళిశాఖ సహాయమంత్రి పవిత్ర మార్గెరిటా ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్ ఎస్ డి